



# మన దునియా

Our News Our World

RNI Number
TELTEL/2023/85680

మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

మన దునియా

ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 298 | జూన్ 26 శుక్రవారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


## మూడు రాష్ట్రాల రైతులకు

# కొత్త ఆశ.. తుంగభద్ర వద్ద రేవంత్ కీలక సందేశం

### తుంగభద్ర నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభం







- చరిత్రలో నిలిచే **ఘట్టమన్న రేవంత్**
- మూడు రాష్ట్రాల **రైతులకు ప్రయోజనమని స్పష్టీకరణ**
- **జల వివాదాలకు** పరిష్కారం కావాలని ఆకాంక్ష
- కృష్ణా-గోదావరి సమస్యల **పరిష్కారమవుతాయని ఆశాభావం**

తుంగభద్ర డ్యామ్ క్రస్ట్ గేట్ల పునరుద్ధరణ దక్షిణ భారత జలవనరుల చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలుస్తుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కర్ణాటకలోని మునీరాబాద్‌లో నూతన క్రస్ట్ గేట్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ ప్రాజెక్టు మూడు రాష్ట్రాల రైతాంగ భవిష్యత్తుకు కొత్త ఆశలు నింపుతోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం గేట్ల పునరుద్ధరణను కేవలం ఇంజినీరింగ్ విజయంగా చూడలేమన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లోని కరవు ప్రభావిత ప్రాంతాలకు ఇది కీలక మైలురాయిగా మారుతుందని చెప్పారు. ముఖ్యంగా రాయలసీమ జిల్లాలైన కర్నూలు, అనంతపురంతో పాటు తెలంగాణలోని పాలమూరు ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న నీటి కష్టాలు తనకు బాగా తెలుసన్నారు. రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశాలు సకాలంలో పరిష్కారం కాకపోవడం వల్ల విలువైన జలాలు సముద్రంలో కలిసిపోతున్నాయని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలు, వివాదాలు

(మిగతా 2వ పేజీలో..)

## వెనెజువెలాకు అన్ని విధాలా అండగా ఉంటాం: మోదీ

### వెనెజువెలాను అతలాకుతలం చేసిన జంట భూకంపాలు

### ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మోదీ

### అన్ని రకాల మానవీయ, వైద్య సహాయసహకారాలను అందిస్తామన్న ప్రధాని

భీకర జంట భూకంపాలు వెనెజువెలా దేశాన్ని అతలాకుతలం చేశాయి. ఈ శతాబ్ద కాలంలోనే అత్యంత శక్తిమంతమైనవిగా నమోదైన ఈ భూకంపాల విధ్వంసంపై భారత ప్రధానమంత్రి మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా మోదీ స్పందిస్తూ... విపత్తు బాధితులకు,

(మిగతా 2వ పేజీలో..)



## వెనిజులాలో భూకంప విలయం.. 164 మంది మృతి

- 971 మందికి పైగా గాయాలు
- 7.2, 7.5 తీవ్రతలతో వరుస ప్రకంపనలు
- లా గ్వైరా ప్రాంతంలో భారీ విధ్వంసం
- అనేక భవనాలు కూలిపోవడంతో సహాయక చర్యలు
- ప్రధాన విమానాశ్రయం, మెట్రో సేవలకు అంతరాయం



(మిగతా 2వ పేజీలో..)

## నీ తండ్రి ఎక్కడ?: అసెంబ్లీ వేదికగా ఉదయనిధిని ప్రశ్నించిన విజయ్.. షాకింగ్ సమాధానం చెప్పిన డీఎంకే!

- తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ మీ నాన్న ఎక్కడ?" అని చేసిన వ్యాఖ్య
- రాష్ట్ర రాజకీయాల్లో రాజుకున్న తీవ్ర వివాదం.. డీఎంకేలో పెరిగిన ఆవేశం
- ఉప ఎన్నికల ద్వారా స్టాలిన్‌ను సభకు తీసుకురావాలని డీఎంకేలో బలపడుతున్న వాదన
- మాటల యుద్ధం వ్యక్తిగత దూషణలకు దారితీయడంపై విమర్శలు

తమిళనాడు ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ అసెంబ్లీలో చేసిన 'మీ తండ్రి ఎక్కడ?' అనే పదునైన వ్యాఖ్య రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఒక్క వ్యాఖ్యతో డీఎంకే శ్రేణుల్లో కొత్త ఆవేశం పెల్లుబుకగా, మాజీ ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎంకే

(మిగతా 2వ పేజీలో..)



## కేసీఆర్ నుండి ఠాక్రే వరకు.. ఓటమి తర్వాత అదే కథ!

**మన దునియా,హైదరాబాద్:జూన్ 25**

ఒకానొక సమయంలో దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు బలమైన శక్తులుగా నిలిచాయి. కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేయాలంటే వాటి మద్దతు తప్పనిసరి అయ్యేది. నేటికీ అదే పరిస్థితి ఉన్నప్పటికీ, బీజేపీ ధాటికి తట్టుకోలేక దేశంలో ప్రాంతీయ పార్టీలు క్రమంగా నిర్వీర్యం అవుతున్నాయి. ఇందుకు తాజా ఉదాహరణగా పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీకి ఎదురైన పరిస్థితి గురించి చెప్పుకోవచ్చు. దాదాపు రెండు దశాబ్దాల పాటు రాష్ట్ర రాజకీయాలను ఆమె శాసించారు. ఏకధాటిగా పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని పాలించారు. ఒకానొక సమయంలో

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## వెనెజువెలాకు అన్ని విధాలా అండగా ఉంటాం: మోదీ

(మొదటి పేజీ తరువాయి)

వెనెజువెలా ప్రభుత్వానికి భారతదేశం తరపున ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కష్టకాలంలో వెనెజువెలాకు అవసరమైన అన్ని రకాల మానవీయ, వైద్య సహాయసహకారాలను అందించేందుకు భారతదేశం సిద్ధంగా ఉందని మోదీ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం వెనెజువెలాలోని మోరోన్ నగరానికి పశ్చిమంగా కేవలం ఒక్క నిమిషం వ్యవధిలోనే 7.2 మరియు 7.5 తీవ్రతతో ఈ జంట భూకంపాలు సంభవించినట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే వెల్లడించింది. దీని ధాటికి రాజధాని కరాకస్ సహా పలు నగరాల్లో వందలాది భవనాలు కుప్పకూలాయి. ఈ భూకంపం సృష్టించిన వైబ్రేషన్స్ దాదాపు 1,700 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రెజిల్‌లోని అమెజాన్ అటవీ ప్రాంతం వరకు కూడా తెలిసివచ్చాయంటే దీని తీవ్రత ఎంత భయంకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. భూకంపం సృష్టించిన నష్టంపై వెనెజువెలా తాత్కాలిక ప్రెసిడెంట్ డెల్సీ రోడ్రిగ్జ్ స్పందిస్తూ... పలు రాష్ట్రాల్లో భారీగా ఆస్తి నష్టం జరిగిందని, రాజధానిలోని ప్రధాన విమానాశ్రయమైన 'సిమోన్ బొలివర్ అంతర్జాతీయ విమానాశ్రయం' తీవ్రంగా దెబ్బతినడంతో దాన్ని పూర్తిగా మూసివేశామని ప్రకటించారు. దేశవ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో పాటు, పరిస్థితి దారుణంగా ఉండటంతో దేశంలోని హెల్త్ స్టాఫ్ (ఆరోగ్య సిబ్బంది) అందరూ అత్యవసర విధులకు హాజరుకావాలని 'మెడికల్ ఎమర్జెన్సీ' ఆర్డర్స్ జారీ చేశారు.

## మూడు రాష్ట్రాల రైతులకు కొత్త ఆశ.. తుంగభద్ర వద్ద రేవంత్ కీలక సందేశం

(మొదటి పేజీ తరువాయి)

పక్కనబెట్టి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. తుంగభద్ర వేదికగా మూడు రాష్ట్రాల మధ్య జరుగుతున్న చర్చలు సానుకూల దిశగా సాగుతున్నాయని సీఎం తెలిపారు. ఇదే స్ఫూర్తితో కృష్ణా, గోదావరి నదీ జలాల పంపకాల సమస్యలకు కూడా శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణకు సంబంధించిన కీలక అంశాన్ని కూడా సీఎం ప్రస్తావించారు. తుంగభద్ర ప్రాజెక్టు నుంచి చట్టబద్ధంగా రావాల్సిన 10 టీఎంసీల నీరు ఇప్పటికీ రాష్ట్రానికి పూర్తిగా అందడం లేదని పేర్కొన్నారు. రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్) పరిధిలోని తెలంగాణ రైతులకు న్యాయం జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో పొరుగు రాష్ట్రాలు సహకార భావంతో వ్యవహరించాలని కోరిన సీఎం, పరస్పర అవగాహనతో ముందుకు సాగితేనే మూడు రాష్ట్రాల రైతాంగానికి దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరుతుందని స్పష్టం చేశారు.

### శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారుడిపై వ్యాఖ్యలు.. హైకోర్టు వేదికగా విచారం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ



నేషనల్ పాలిటిక్స్‌లో ఎప్పుడూ అటాక్ మోడ్‌లో ఉండే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఈసారి మాత్రం ఒక అనూహ్యమైన నిర్ణయం తీసుకున్నారు. మధ్యప్రదేశ్ మాజీ సీఎం, ప్రస్తుత కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కుమారుడు కార్తికేయ సింగ్ చౌహాన్‌పై గతంలో తాను చేసిన కామెంట్స్ పట్ల రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మధ్యప్రదేశ్ హైకోర్టులో రాహుల్ తరఫు లాయర్ సమర్పించిన ఒక స్పెషల్ పిటిషన్ ఇప్పుడు దేశవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది. గత మధ్యప్రదేశ్ ఎన్నికల సమయంలో రాహుల్ గాంధీ ప్రచారం చేస్తూ... శివరాజ్ సింగ్ చౌహాన్ ఫ్యామిలీని, ముఖ్యంగా ఆయన కొడుకు కార్తికేయ సింగ్‌ను టార్గెట్ చేస్తూ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. దీనిపై కార్తికేయ అస్సలు తగ్గలేదు. ఎలాంటి ఆధారాలు లేకుండా తన క్యారెక్టర్‌ను, ప్రతిష్టను దెబ్బతీసేలా రాహుల్ మాట్లాడారంటూ భోపాల్ కోర్టులో క్రిమినల్ పరువు నష్టం కేసు ఫైల్ చేశారు. ఈ కేసు తీవ్రతను తగ్గించి, దీని నుండి తనకు మినహాయింపు ఇవ్వాలని కోరుతూ రాహుల్ గాంధీ హైకోర్టును ఆశ్రయించారు. "ఆనాడు ఎన్నికల ప్రచారంలో చేసిన వ్యాఖ్యలు కార్తికేయను ఉద్దేశించినవి కావు, పొరపాటున అలా జరిగిపోయింది" అని పేర్కొంటూ కోర్టు వేదికగా విచారం వ్యక్తం చేశారు. ఈ పొరపాటును పరిగణనలోకి తీసుకుని కేసు తీవ్రతను తగ్గించాలని కోర్టును కోరారు. రాహుల్ విన్నపంపై కోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే విషయంపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

# కేసీఆర్ నుండి ఠాక్రే వరకు.. ఓటమి తర్వాత అదే కథ!

(మొదటి పేజీ తరువాయి)

ప్రధానమంత్రి పదవిని సైతం ఆశించారు. ఆ స్థాయికి ఎదిగిన ఆమె, ఇటీవల పశ్చిమ బెంగాల్ శాసనసభ ఎన్నికలలో ఓడిపోగానే తృణమూల్ కాంగ్రెస్‌లో 59 మంది ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు తిరుగుబాటు చేశారు. వారు సోమవారం కోల్‌కత్తాలో సమావేశమై ఆమెను పార్టీ అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇకపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ తమదేనని వారు ప్రకటించుకున్నారు. తెలంగాణ రాజకీయాలను రెండు దశాబ్దాల పాటు శాసించిన బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇలాగే ఉంది. ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోగానే పది మంది ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు పార్టీని వీడి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరిపోగా, ఇటీవల ఆయన కుమార్తె కల్వకుంట్ల కవిత టీఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. తమిళనాడులో విజయ్ నేతృత్వంలో టీవీకే పార్టీ ప్రభుత్వం ఏర్పాటు సమయంలో.. అన్నాడీఎంకేకు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు పార్టీ అధిష్ఠానంపై తిరుగుబాటు చేసి విజయ్‌కు మద్దతు ఇచ్చారు. మహారాష్ట్రలో శివసేనతో సహా పలు రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు ఇలాగే విచ్ఛిన్నం అవుతున్నాయి. ఇండియా కూటమిలో భాగస్వాములుగా ఉన్న ప్రాంతీయ పార్టీలే ఈ విధంగా వరుసగా విచ్ఛిన్నం అవుతుండటంతో పలువురు బీజేపీని నిందిస్తున్నారు. కానీ ఆయా పార్టీలలో వారసత్వ కుటుంబ రాజకీయాలు, రెండో శ్రేణి నాయకత్వం బలహీనపడటం, పదవి, అధికార కాంక్ష, ప్రలోభాలు, బెదిరింపులు, అవినీతి కేసులు వంటి అనేక ఇతర కారణాలు కూడా కనిపిస్తున్నాయి. ఇండియా కూటమిలో ప్రాంతీయ పార్టీలు ఈ విధంగా విచ్ఛిన్నమవుతుంటే కాంగ్రెస్ అధిష్ఠానం నిస్సహాయంగా చూస్తూ ఉండిపోతోంది. కనుక వచ్చే సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మరోసారి అపజయం తప్పకపోవచ్చు. ప్రజాస్వామ్యం కంటే పదవి, అధికారమే ముఖ్యమనుకోవడం వలననే ఇటువంటి అవాంఛనీయ రాజకీయ పరిణామాలు జరుగుతున్నాయి. కానీ ఒకసారి ఈ విధంగా దెబ్బ తిన్న తర్వాత కాంగ్రెస్‌తో సహా అన్ని ప్రాంతీయ పార్టీలు ప్రజాస్వామ్యం అవసరం, గొప్పదనాన్ని గుర్తించి దానిని కాపాడుకోవాలని ప్రజలను కోరుతున్నాయి. కానీ చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకొని బాధపడి ఏం ప్రయోజనం?!

# వెనిజులాలో భూకంప విలయం.. 164 మంది మృతి

**పలు దేశాల నుంచి సహాయక బృందాల రాక**

వరుస భూకంపాల ధాటికి వెనిజులాలో ఇప్పటి వరకు 164 మంది చనిపోయినట్లు గుర్తించారు. మరో 971 మంది తీవ్రంగా గాయపడ్డారు. భవనాల శిథిలాల కింద చాలా మంది చిక్కుకుపోయినట్లు అనుమానిస్తున్నారు. దీంతో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత వందేళ్లలో ఆ దేశాన్ని తాకిన అత్యంత శక్తిమంతమైన భూకంపాల్లో ఇవి ఒకటిగా నమోదయ్యాయి. రాజధాని కారకాస్‌తో పాటు పలు రాష్ట్రాల్లో తీవ్ర నష్టం సంభవించింది. ముఖ్యంగా లా గ్వైరా ప్రాంతం అత్యంత ప్రభావితమైంది. డజన్ల కొద్దీ భవనాలు నేలమట్టమవగా, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు సహాయక బృందాలు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాయి. రాష్ట్ర టెలివిజన్ ప్రసారం చేసిన దృశ్యాల్లో శిథిలాల కింద చిక్కుకున్న ముగ్గురు చిన్నారులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చిన ఘటన కనిపించింది. భూకంపాల సమయంలో కారకాస్‌లో భవనాలు ఊగిపోవడంతో ప్రజలు భయంతో రోడ్లపైకి పరుగులు తీశారు. పలుచోట్ల విద్యుత్, మొబైల్ సేవలు నిలిచిపోయాయి. ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయానికి కూడా నష్టం వాటిల్లడంతో విమాన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మెట్రో సేవలను నిలిపివేయగా, పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. అమెరికా భూకంప పరిశోధనా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం మొదటి భూకంపం కారకాస్‌కు పశ్చిమాన ఉన్న మోరాన్ సమీపంలో సంభవించగా, కేవలం నిమిషం వ్యవధిలోనే మరో భారీ భూకంపం నమోదైంది. ఈ ప్రకంపనలు బ్రెజిల్, కొలంబియా వరకు అనిపించాయి. విపత్తు తీవ్రత దృష్ట్యా అమెరికా, మెక్సికో, ఖతార్, ఎల్‌సాల్వడార్ సహా పలు దేశాలు సహాయక బృందాలు, వైద్య సాయం పంపుతున్నాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని ప్రకటించి సహాయక చర్యలను ముమ్మరం చేసింది.

## నీ తండ్రి ఎక్కడ?: అసెంబ్లీ వేదికగా ఉదయనిధిని ప్రశ్నించిన విజయ్.. షాకింగ్ సమాధానం చెప్పిన డీఎంకే!

(మొదటి పేజీ తరువాయి)

స్టాలిన్‌ను తిరిగి శాసనసభకు తీసుకురావాలనే డిమాండ్లు బహిరంగంగా వినిపిస్తున్నాయి. త్వరలో జరగనున్న ఉప ఎన్నికల ద్వారా ఆయన రీఎంట్రీకి రంగం సిద్ధమవుతోందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేను నడిపించిన ఎంకే స్టాలిన్, తన సొంత నియోజకవర్గం కొలత్తూరులో టీవీకే అభ్యర్థి చేతిలో అనూహ్యంగా ఓటమి పాలయ్యారు. అప్పటి నుంచి ఆయన అసెంబ్లీకి దూరంగా ఉంటుండగా, ఆయన కుమారుడు ఉదయనిధి స్టాలిన్ ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో సీఎం విజయ్ మాట్లాడుతూ ఒక కథ చెబుతూ 'మీ నాన్న ఎక్కడ?' అని ప్రశ్నించారు. ఇది ఉదయనిధిని, సభలో లేని ఆయన తండ్రి స్టాలిన్‌ను ఉద్దేశించి చేసిన పరోక్ష విమర్శగా అందరూ భావించారు. ఈ వ్యాఖ్యలపై స్టాలిన్ స్పందిస్తూ, "నేను ప్రజల హృదయాల్లో ఉన్నాను. అసెంబ్లీలో లేకపోవచ్చు, కానీ ప్రజలు నన్ను ఎక్కడ వెతికితే అక్కడ ఉంటాను" అని బదులిచ్చారు. అయితే, డీఎంకే సీనియర్ నేత, ఎమ్మెల్యే కేఎన్ నెహ్రూ మరింత ఘాటుగా స్పందించారు. "మా నాయకుడిని, మీ నాన్న ఎక్కడ అని అడిగారు కదా? ఆయన వస్తారు. అతి త్వరలోనే వస్తారు. తిరిగి బాధ్యతలు స్వీకరిస్తారు. కానీ ఈ వ్యాఖ్య తర్వాత తమిళనాడు వ్యాప్తంగా ఉన్న కార్యకర్తలు ఆయన రావాలని కోరుకుంటున్నారు" అని అన్నారు. ఈ వ్యాఖ్యలతో స్టాలిన్ పునరాగమనాన్ని పార్టీ ఎంత బలంగా కోరుకుంటుందో స్పష్టమైంది. మరోవైపు సీఎం విజయ్ వ్యాఖ్యలపై ఆయన కూటమిలోని భాగస్వామ్య పక్షాల నుంచి కూడా విమర్శలు వచ్చాయి. వీసీకే అధినేత థోల్ తిరుమావళవన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి హోదాకు ఇటువంటి వ్యాఖ్యలు తగవని, సభా గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత సీఎంపై ఉందని హితవు పలికారు. ఈ రాజకీయ మాటల యుద్ధం కాస్తా వ్యక్తిగత దూషణల స్థాయికి చేరింది. ఉదయనిధి స్టాలిన్ తన 'ఎక్స్' ఖాతాలో "చెంగల్పట్టు కోర్టులో భర్త కోసం వెతుకుతున్న భార్య" అంటూ చేసిన పోస్ట్, విజయ్ వ్యక్తిగత జీవితంలోని వివాదాలను ఉద్దేశించినదేనని భావిస్తున్నారు. ఇరుపక్షాల నేతలు వ్యక్తిగత జీవితాలను రాజకీయాల్లోకి లాగడంపై విమర్శలు వెల్లువెత్తాయి. ప్రస్తుతం రాష్ట్రంలో 6 అసెంబ్లీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. తాను గెలిచిన రెండు స్థానాల్లో ఒకటైన తిరుచ్చి ఈస్ట్ స్థానానికి విజయ్ రాజీనామా చేయగా, ఐదుగురు ఏఐఏడీఎంకే ఎమ్మెల్యేలు రాజీనామా చేసి టీవీకేలో చేరారు. ఈ స్థానాలకు జరగనున్న ఉప ఎన్నికలు విజయ్ ప్రభుత్వానికి తొలి ప్రధాన అగ్నిపరీక్షగా నిలవనున్నాయి. ఇదే అదనుగా తమ అగ్రనేత స్టాలిన్‌ను తిరిగి సభకు పంపించి, ప్రభుత్వానికి గట్టి పోటీ ఇవ్వాలని డీఎంకే భావిస్తోంది. స్టాలిన్ పోటీపై అధికారికంగా ఎలాంటి ప్రకటన రానప్పటికీ, డీఎంకేలో మాత్రం ఆయన రావాలన్న డిమాండ్ రోజురోజుకూ బలపడుతోంది. సీఎం విజయ్ వ్యాఖ్యే ఇందుకు ఆజ్యం పోసినట్లయింది.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

జూన్ | శుక్రవారం | 26 | 2026



# కేజీబీవీకి కార్పొరేట్ తరహాలో భవనం

**విశాలమైన గదులు.. ఆధునిక వసతులు**

సంగెం : గ్రామీణ ప్రాంత బాలికలకు నాణ్యమైన విద్య అందించే లక్ష్యంతో మండల కేంద్రంలో ఏర్పా టైన కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయ (కే జీబీవీ)కు కార్పొరేట్ తరహాలో భవనం రూపు దిద్దుకుంటోంది. విశాలమైన గదులు, ఆధునిక వస తులతో నిర్మాణం పూర్తి కావొచ్చింది. విద్యాలయ లో 6 నుంచి 10వ తరగతులకు చెందిన 200 మం దికి, ఇంటర్మీడియెట్లో సీఈసీ, ఎంపీహెచ్ఐడబ్ల్యూ కోర్సు చదువుతున్న 160 మందికి విద్య అందిస్తు న్నారు. గతంలో ఉన్న భవనంలో 17 గదులు ఉండ గా ఇటీవల ఇంటర్మీడియట్ విద్యాబోధన ప్రారం భం కావడంతో తరగతులకు, హాస్టల్కు ఇరుకుగా ఉండేది. ఏడాదిన్నర క్రితం రూ. 3.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టి 14 గదుల మూడంతస్తుల భవనం అన్ని హంగులతో కూడిన వసతులతో నిర్మాణం దాదాపు పూర్తి చేసుకుంది. ఆధునిక హంగులు కేజీబీవీలో విశాలమైన తరగతి గదులు, స్మార్ట్ ప్రారంభానికి సిద్ధమవుతున్న నూతన భవనం క్లాసరీములు, కంప్యూటర్ ల్యాబ్లు, గ్రం థాలయం, శుభ్రమైన హాస్టల్ గదులు, తాగునీటి సదుపాయం, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, స్నానపు గదులు, క్రీడా మైదానం వంటి వసతులు కల్పించారు. తద్వారా విద్యార్థినులు చదువుకోవ డంతోపాటు ఇతర రంగాల్లో ప్రతిభ చాటే అవ కాశం పొందుతున్నారు. ఉచిత వసతి, భోజనం, పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందిస్తుండడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల బాలికలకు త్వరలో ప్రారంభం కేజీబీవీలో నూతన అకడమిక్ బ్లాక్ నిర్మాణం పూర్తి కావొచ్చింది. పాత భవనంలోను మరో 20 అటాచ్డ్ బాత్రూ ముల నిర్మాణం జరుగుతోంది. అన్ని మౌలిక వసతులతో కూడిన తరగతి, హాస్టల్ గదు లున్నాయి. నాణ్యమైన విద్య అందుతుండడంతో విద్యార్థులు జిల్లాస్థాయిలో టాపర్లుగా నిలుస్తు న్నారు. ఈ క్రమంలో ప్రవేశాల కోసం పోటీ నెల కొంది. ఖాళీలు లేకపోవడంతో ఇతర కేజీబీవీలకు



పంపిస్తున్నాం. నూతన భవనంను త్వరలో ప్రారంభించే అవకాశం ఉంది.

**-నీలిమ, ప్రత్యేక అధికారి, కేజీబీవీ**



కేజీబీవీ చాలా ఉపయోగకరంగా ఉంది. నాణ్యమైన విద్య అందుతుండడంతోపాటు బాలికల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడంతో తల్లితండ్రుల్లోనూ హర్షం వ్యక్తం అవుతోంది. గతంలో ఉన్న భవవంలోని 20 గదుల్లోనూ అటాచ్డ్ బాత్రూములు నిర్మిస్తున్నారు.

# హనుమద్గిరి ఆలయంలో మహా మండప నిర్మాణానికి భూమిపూజ





**మన దునియా. హనుమకొండ:**

హనుమకొండ పద్మాక్షి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం

హనుమకొండ పద్మాక్షి రోడ్డులో గల హనుమద్గిరి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం నందు ఈరోజు మహా మండపం నిర్మాణం భూమి పూజ కార్యక్రమం ఘనంగా వేద పండితులు ఆరుట్ల రామాచార్యులు నిర్వహించడమైనది గుడి కమిటీ చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గుడిని ఎంతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు గుడికి వచ్చే భక్తులు అభివృద్ధి కార్యక్రమాలు చూసి కమిటీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి భక్తులు ప్రశంసిస్తున్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ. అన్నదాన కమిటీ సభ్యులు భక్తులు బెండల అర్జున్ రావు గందె కృష్ణ కనుకుంట్ల రవికుమార్ అంబటి నరేందర్ కద్రుదశరథ్ మాదాసు మొగులయ్య సుధాకర్ సదానందం పోచన రాజు నల్లెల్లరాజు ఎల్లయ్య ప్రభాకర్ మేఘ రాజు నట్వర్ రాజయ్య అశోక్ శివరాం శీనన్నఅధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది

# బూజు పట్టిన పచ్చళ్ల విక్రయం.. వ్యాపారి అరెస్టు

**మన దునియా,వరంగల్:జూన్ 25:**

కాలం చెల్లి బూజు పట్టిన పచ్చళ్లను ప్రిజర్వేటివ్స్ కలిపి విక్రయిస్తున్న వ్యాపారిని ఇంతేజార్గంజ్ పోలీసులు, ఆహార భద్రత అధికారులతో కలిసి పట్టుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన ఆరికాల శ్రీనివాస్ (51) ఎలాంటి అనుమతులు లేకుండా పచ్చళ్లు తయారు చేసి విక్రయిస్తున్నాడు. కాలం చెల్లి బూజు పట్టిన పచ్చళ్లకు రసాయనాలు కలిపి ప్రజలను మోసగిస్తూ అమ్ముతున్నట్లు విచారణలో తేలింది. దాడుల్లో నిందితుడి వద్ద నుంచి 17 డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన పచ్చళ్లు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 9 డ్రమ్ముల మామిడికాయ, 5 డ్రమ్ముల టమాటా, 2 డ్రమ్ముల నిమ్మకాయ, ఒక డ్రమ్ము ఉసిరికాయ పచ్చడి ఉన్నాయి. స్వాధీనం చేసుకున్న పచ్చళ్ల విలువ సుమారు రూ. 3.40 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. నిందితుడిపై ఇంతేజార్గంజ్ పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

**ఆహార భద్రతపై పర్యవేక్షణ పెంచాలి**

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాల్లో ఆహార భద్రత అధికారులు తరచూ తనిఖీలు నిర్వహించాలని వినియోగదారులు కోరుతున్నారు. అక్రమాలు వెలుగులోకి వచ్చినప్పుడే కాకుండా నిరంతర పర్యవేక్షణ అవసరమని అభిప్రాయపడుతున్నారు.



# రేవూరి దిష్టిబొమ్మ దహనం చేసిన బీఆర్ఎస్ నేతలు



**సంగెం మన దునియా జూన్ 25**

సంగెం మండల కేంద్రంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ నాయకులు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఎమ్మెల్యే చేసిన ఆరోపణలు నిరాధారమని మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి విమర్శించారు. కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, నియోజకవర్గ అభివృద్ధిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కీలక పాత్ర ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో విఫలమైందని ఆరోపించారు.

# ఉప్పల్ శివారులో రెండు బైక్‌లు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు

**మన దునియా ప్రతినిధి, కమలాపూర్:**



హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం ఉప్పల్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. భీంపల్లి గ్రామానికి చెందిన అకినపల్లి తిరుపతి కమలాపూర్ నుంచి భీంపల్లికి బైక్‌పై వెళ్తుండగా, వెనుక నుంచి వచ్చిన భీమదేవరపల్లి మండలం మాణిక్యపూర్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి గణేష్ బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అకినపల్లి తిరుపతికి ఎడమ కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలయ్యాయి. తాళ్లపల్లి గణేష్‌కు కూడా కాలికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ ఉపేందర్, పైలట్ గురునాథ్ ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులకు ప్రాథమిక చికిత్స అందించి, మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.

# ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహణ

**మన దునియా, జూన్ 25,మంచిర్యాల జిల్లా**

మందమర్రి స్థానిక సి.ఈ.ఆర్ క్లబ్ (సి ఈ ఆర్ క్లబ్) ఆవరణలో మందమర్రి ఏరియాకు చెందిన ఎన్.సి.డబ్ల్యూ.ఏ ఉద్యోగులకు సీనియారిటీ ప్రాతిపదికన క్వార్టర్ల కేటాయింపు కౌన్సెలింగ్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమం వివరాలను అధికారులు వెల్లడిస్తూ, మొత్తం 109 క్వార్టర్లు అందుబాటులో ఉండగా, వాటి కోసం 175 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం సీనియారిటీ ప్రాతిపదికన పారదర్శకమైన పద్ధతిలో కౌన్సెలింగ్ నిర్వహించి, 27 మంది అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లను కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ కౌన్సెలింగ్ ప్రక్రియలో ఎస్ వో టూ జీఎం జి.ఎల్. ప్రసాద్, డివై పీఎం విజయ్ సందీప్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ కార్తీక్, పర్సనల్ డిపార్ట్ మెంట్ ఓ ఎస్ రాజలింగు, మేనేజ్మెంట్ ట్రైనింగ్ సివిల్ ఆర్.వీణ మ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొని కేటాయింపు పక్రియను పర్యవేక్షించారు.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం

# కేంద్ర కేబినెట్‌లో భారీ మార్పులు.. 38 మంది మంత్రులపై వేటు?

**మన దునియా,న్యూఢిల్లీ:జూన్ 25**




కేంద్ర మంత్రివర్గంలో త్వరలోనే భారీ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు జాతీయ రాజకీయ వర్గాల్లో జోరుగా ప్రచారం సాగుతోంది. పనితీరు ఆశించిన స్థాయిలో లేని మంత్రులతప్పిస్తారని సమాచారం. అలాగే ఎన్నికల దృష్ట్యా కీలక రాష్ట్రాలకు చెందిన ఎంపీలకు మంత్రి పదవులు కట్టబెట్టే వ్యూహాన్ని బీజేపీ అమలు చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. దాదాపు 38 మంది మంత్రుల బాధ్యతల్లో మార్పులు ఉండే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. శ్రీకాంత్ షిండే, ఈటల రాజేందర్, డీకే అరుణ, కకోలీ ఘోష్ వంటి నేతలకు అవకాశాలు దక్కవచ్చని సమాచారం.

# నవ వధువు అనుమానాస్పద మృతి

**విశాఖ పీఎంపాలెం పోలీసుస్టేషన్ పరిధి ఆర్ హెచ్ కాలనీలో విషాద ఘటన**

**పెళ్ళైన 40 రోజులకే నవ వధువు యాండ్రాపు కృష్ణవేణి (25) అనుమానాస్పదస్థితిలో ఊరి వేసుకుని మృతి.**

**మన దునియా,విజయనగరం జిల్లా మెంటాడ:జూన్ 25**



విజయనగరం జిల్లా మెంటాడ ప్రాంతానికి చెందిన దగ్గర బంధువైన యాండ్రాపు మురళీతో ఈ ఏడాది మే 13వ తేదీన కృష్ణ వేణికి వివాహమైంది. మురళీ ఓ కంపెనీ లో పనిచేస్తుండగా, కృష్ణవేణి గోపాల పట్నం ప్రాంతంలోని షాప్ లో పనిచేస్తున్నారు. కొత్తగా పెళ్ల యిన వీరు గత 20 రోజులుగా పీఎంపాలెంలోని ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో మురళీ బుధవారం ఉదయం డ్యూటీ నుండి రాత్రి ఇంటికి తిరిగొచ్చేసరికి ఆమె ఫ్యాన్కు ఉరేసుకుని విగ తజీవిగా కనిపించింది. దీంతో మురళీ స్థానిక పోలీసులకు సమాచారమందించారు. వెంటనే ఏసీపీ అప్పలరాజు, సీఐ బాలకృష్ణ ఘట నాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కృష్ణవేణి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, ప్రస్తుతం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలకృష్ణ పేర్కొన్నారు.

# రాబోయే రెండు రోజులు తెలంగాణలో భారీ వర్షాలు..12 జిల్లాలకు ఎల్లో అలర్ట్

**మన దునియా,హైదరాబాద్:జూన్ 25**

వానలకోసం ఎదురుచూస్తున్న రైతన్నలకు వాతావరణ శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. రానున్న రెండురోజులు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురవనున్నాయి. తెలంగాణలోని సగం జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని అంచనా వేసింది.కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపు, ఈదురుగాలులతో కూడిన వానలు పడొచ్చని తెలపింది. ఇక హైదరాబాద్ సిటీ విషయానికి వస్తే పొద్దంతా వాతావరణం పొడిగా ఉండి సాయంత్రం రాత్రి వేళల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలర్ట్ జారీ చేసింది.కొత్తగూడెం, ఖమ్మ, నల్లగొండ, సూర్యాపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలకుకురుస్తాయని అంచనా వేస్తూ ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఇక ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల , రాజన్న సిరిసిల్ల , కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో గంటకలు 30 కి.మీలనుంచి 40 కి.మీ వేగంతో ఈదురుగాలులతో మోస్తరు నుంచి భారీ వర్షం పడుతుందని తెలిపింది. మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో కూడా అక్కడక్కడా వానలుపడే ఛాన్స్ ఉందని అంచాన వేసింది ఐఎండీ.




# భీంపల్లిలో డ్రగ్స్, గంజాయి నివారణపై అవగాహన కార్యక్రమం






**యువత సరైన దారి ఎంచుకోవాలి, బంగారు భవిష్యత్తు వైపు,అడుగులు వెయ్యాలి**

**మన దునియా, కమలాపూర్,**

కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామంలో మత్తు పదార్థాలు, డ్రగ్స్, గంజాయి వంటి నిషేధిత పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కమలాపూర్ సీఐ నవీన్ యాదవ్, ఎస్ఐ దిలీప్‌తో పాటు పోలీసు సిబ్బంది గ్రామంలోని కూలీలు, ప్రజలను నేరుగా కలిసి మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, ఆర్థిక నష్టాలపై వివరించారు.ఈ సందర్భంగా సీఐ నవీన్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ లేదా గంజాయి విక్రయం, వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.కార్యక్రమంలో భీంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, పోలీసు సిబ్బంది, గ్రామస్తులు, కూలీలు పాల్గొన్నారు. గ్రామంలో మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వివరణ ఇచ్చారు

# చంద్రుపట్లలో ప్రతి రోడ్డుని తిరిగిన ఎంపీడీవో కృపాకర్ మరియు గ్రామపంచాయతీ కొత్త బిల్డింగు నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామని హామీ













**మహిళలకు గ్రామ సమైక్య భవనాన్ని కూడా కట్టిస్తాం హామీ ఇచ్చిన ఎంపీడీవో**

**మన దునియా, వాజేడు ,జూన్ 25**

ములుగు జిల్లా వాజేడు మండలం చంద్రుపట్ల గ్రామపంచాయతీని సందర్శించిన వాజేడు మండల ఎంపీడీవో కృపాకర్ పంచాయతీలోని రోడ్లన్నీ అన్నిటిని సున్నంగా పరిశీలించి వర్షాకాలం సీజన్ గా రావడంతో దోమలు ఈగలు మురికి నీటి కాలువలు లేకుండా అప్రమత్తంగా చేయాలని ఎంపీడీవో కృపాకర్ చూపించారు అదేవిధంగా సర్పంచ్ అనుముల సంధ్యారాణికి ఎంపీడీవో పలు సూచనలు చేశారు సీసీ రోడ్ల పక్కన సైడ్ కాలువలు మరియు డ్రైనేజీ ఉన్న చెత్త చెదారం నీటుగా చేయాలని రోడ్లమీద ఎక్కడ బురద నీటి గుంటలు లేకుండా ప్రజల సహకారంతో మరియు వార్డు మెంబర్ల సహకారంతో సలహాలు సూచనలు తీసుకొని గ్రామపంచాయతీని చక్కగా తీర్చిదిద్దాలని పలు సూచనలు చేశారు అదేవిధంగా గత నాలుగుసంవత్సరాలుగా పిల్లరునిర్మాణంలోనే వున్న కొత్త గ్రామపంచాయతీ నిర్మాణానికి ఐటీడీఏ ఏఈ తో మాట్లాడి అతి తొందరగా బిల్లింగ్ నిర్మాణాన్ని చే పట్టేటట్టు చేస్తానని అన్నారు అట్లాగే గ్రామ పంచాయతీలోని నర్సరీ దగ్గరకు వెళ్లి దాన్ని పరిశీలించి చూశారు నర్సరీలు మొక్కలు వేసే సైజు వచ్చినవి కావున వర్షాలు పడుతున్నాయి కాబట్టి మొక్కలను రోడ్డు సైడ్లలో వేయాలని సెక్రటరీ మరియు సర్పంచ్ సూచించారు అదేవిధంగా గ్రామ సమైక్య భవనానికి స్థలాన్ని కేటాయింపు చేసి అతి తొందరలోనే నేను మహిళా సమైక్య భవనాన్ని నిర్మించే విధంగా చర్యలు చేపడతానని అన్నారు ఆ తరువాత గ్రామపంచాయతీ లో కూర్చొని గ్రామపంచాయతీ పరిధిలోని చాలా సమస్యలని వారి డైరీలో నోట్ చేసుకున్నారు సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లను అందరి తీర్మానాలతో ఏ పనులు చేయాలి అని ఒక నిర్ణయాన్ని అమలు చేసుకోవాలని చెప్పినారూ మరియు సాధ్యమైనంత త్వరలో కొత్త సెక్రెటరీ గారిని మీ గ్రామపంచాయతీకి నిర్ణయిస్తామని అన్నారు శానిటైజర్ విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా ప్రతి రోడ్డులో ప్రతి సైట్ కాలువలు మురుగునీరు ఆగకుండా చూడాలని వర్షాకాలం సీజన్ కావడంతో ఆ మురికి నీటిలో దోమలు వాలి పిల్లలు పెట్టడం వలన డెంగు మలేరియా సీజనల్ వ్యాధులు ఏర్పడతాయని అక్కడికి వచ్చిన ప్రజలకి తెలియజేశారు సమస్యలు ఏమైనా ఉంటే నా దృష్టికి తీసుకు రాగలరని సాధ్యమైనంత తొందరగా సమస్యలను పరిష్కరించటానికి మేము మా ఆఫీసర్ దగ్గరికి సమస్యను తీసుకెళ్తామని తెలియజేశారుఅంగన్వాడి సెంటర్ దగ్గరకు వెళ్లడం జరిగింది అక్కడ పిల్లలను ఆప్యాయతగా పలకరించారు మరియు అంగన్వాడీ టీచర్ నీ పిల్లలు ఎంతమంది వచ్చారు పిల్లలకు ఏమేమి వంటలు చేస్తున్నారని విషయాలను తెలుసుకున్నారు అదేవిధంగా అంగన్వాడి చుట్టుప్రక్కల ఉన్న చెత్తాచెదారం శుభ్రం చేయాలని సర్పంచ్‌కి సూచించారు మరియు అంగన్వాడి నలుమూలలలో బోర్డులు ఏర్పాటు చేస్తానని చెప్పారు అంగన్వాడి- 2 సెంటర్కు వెళ్లడం జరిగింది అక్కడ కూడా వారి వంటలను పరిశీలించడం జరిగింది పిల్లలకు ప్రోటీన్స్ సాధ్యమైనంతవరకు తప్పనిసరిగా అందించాలని అక్కడ ఉన్న ఆయాలకు విషయాలను తెలియజేశారు పిల్లలకు పోషకాహారం అందించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు వర్షాకాలం సీజన్ కాబట్టి చిన్నపిల్లలు అంగన్వాడి సెంటర్లలో ఉంటారు కాబట్టి చుట్టుపక్కల ప్రదేశాన్ని శుభ్రంగా ఉంచాలని టీచర్స్ కు మరియు ఆయలకు సూచించారు ఈ కార్యక్రమంలో చంద్రుపట్ల గ్రామ పెద్దలు మరియు ప్రజలు ఎంపీడీవో కృపాకర్ తో కలిసి పాల్గొన్నారు

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం
జూన్ | శుక్రవారం | 26 | 2026


# డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం







**డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి.**

**పోలీసుల అవగాహన సదస్సు**

**వ్యాసరచన. చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది**

**మన దునియా,గోవిందరావుపేట, పస్రా:జూన్ 25**

అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న "డ్రగ్ అవేర్‌నెస్ వీక్--2026"లో భాగంగా గోవిందరావుపేట మండలంలోని పసర పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, డీఎస్పీ రవీందర్ సూచనలతో, సీఐ దయాకర్ పర్యవేక్షణలో, పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. అలాగే డ్రగ్స్ వ్యతిరేకంగా వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి,




ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.అధికారులు మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవరచుకోవాలని సూచించారు. సమాజంలో డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు 1908 టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉందని తెలిపారు. అలాగే స్థానిక పోలీసులకు కాల్ లేదా సందేశం ద్వారా సమాచారం అందించవచ్చని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యత గా ఉంటాయి నీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చల్వాయి జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ మల్లారెడ్డి. ఉపాధ్యాయులు వాసుదేవ్ రెడ్డి అన్నపూర్ణ. చల్వాయి మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ .కుమార్. యాంటీ డ్రగ్స్ కోఆర్డినేటర్ ఎస్ భవాని. ప్రాజెక్ట్ నగర్. ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాల వార్డెన్ ప్రశాంత్. ఏఎన్ఎం ప్రవళిక.విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వడలో బల్లి కలకలం..!






**టిఫిన్ సెంటర్‌కు రూ.10 వేల జరిమానా.. వారం రోజుల సీజ్**

**నిత్య తనిఖీలపై ప్రజల డిమాండ్**

**మన దునియా,కాశీబుగ్గ,జాన్ 24**

వరంగల్ కాశీబుగ్గలోని అన్నపూర్ణ టిఫిన్ సెంటర్‌లో వడలో చనిపోయిన బల్లి కనిపించడం కలకలం రేపింది. ఉదయం టిఫిన్ చేసేందుకు వచ్చిన ఓ వినియోగదారుడు వడ ఆర్డర్ చేయగా, తింటున్న సమయంలో వడలో బల్లి శరీరం కనిపించడంతో ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. దీంతో బాధితుడు ఫుడ్ సేఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశాడు.ఫిర్యాదు అందుకున్న వరంగల్ ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక ఆధ్వర్యంలో అధికారులు టిఫిన్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో పరిశుభ్రత లోపాలు, ఆహార భద్రతా నిబంధనల ఉల్లంఘనలు గుర్తించిన అధికారులు యాజమాన్యంపై రూ.10 వేల జరిమానా విధించారు. అలాగే హోటల్‌ను వారం రోజుల పాటు సీజ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన మరమ్మతులు, పరిశుభ్రత ప్రమాణాలు అమలు చేసిన అనంతరం మాత్రమే తిరిగి కార్యకలాపాలు ప్రారంభించాలని సూచించారు.తనిఖీల సందర్భంగా మున్సిపల్ సిబ్బంది కూడా హోటల్‌ను పరిశీలించారు. హోటల్ పరిసరాల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని గుర్తించి, వెంటనే డ్రైనేజీ ఏర్పాటు చేసుకోవాలని యాజమాన్యానికి సూచించారు. ప్రజారోగ్యానికి భంగం కలగకుండా అన్ని నిబంధనలు పాటించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఫుడ్ సేఫ్టీ అధికారి మౌనిక మాట్లాడుతూ..... బజ్జీల బండ్ల నుంచి టిఫిన్ సెంటర్లు, హోటళ్లు, రెస్టారెంట్ల వరకు ఆహార పదార్థాల తయారీలో నాణ్యమైన నూనె మాత్రమే వినియోగించాలని సూచించారు. ఒకసారి ఉపయోగించిన నూనెను మళ్లీ మళ్లీ వాడటం వల్ల ఆరోగ్య సమస్యలతో పాటు క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని హెచ్చరించారు. పరిశుభ్రత, నాణ్యత విషయంలో ఆహార వ్యాపారులు రాజీ పడొద్దని సూచించారు.తనిఖీల అనంతరం స్థానిక ప్రజలకు ఆహార భద్రతపై అవగాహన కల్పించారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, ఫుడ్ స్టాళ్లలో నాణ్యతా లోపాలు, పరిశుభ్రత సమస్యలు కనిపిస్తే నేరుగా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. ప్రజారోగ్య పరిరక్షణ కోసం ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. తనిఖీల్లో ఫుడ్ సేఫ్టీ సిబ్బంది నరేష్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**నిత్య తనిఖీలపై ప్రజల డిమాండ్**

వడలో బల్లి ఘటన నేపథ్యంలో ఫుడ్ సేఫ్టీ శాఖ పనితీరుపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. హోటళ్లు, టిఫిన్ సెంటర్లు, రెస్టారెంట్లు, బేకరీలు, బార్‌లకు అనుబంధంగా ఉన్న ఫుడ్ అవుట్‌లెట్లలో అధికారులు క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. ఏదైనా ఘటన జరిగిన తర్వాత మాత్రమే స్పందించి జరిమానాలు విధించడం కాకుండా, ముందస్తు తనిఖీలతో లోపాలను గుర్తించి సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడుతున్నారు. వరంగల్ నగరంలో ఫుడ్ సేఫ్టీ శాఖ తనిఖీలు ఎప్పుడు జరిగాయో కూడా తెలియని పరిస్థితి ఉందని, ప్రజారోగ్య పరిరక్షణ కోసం నిత్య పర్యవేక్షణ అవసరమని స్థానికులు పేర్కొంటున్నారు.

## కొత్త పెన్షన్ల మంజూరు, పంపిణీ పై కీలక నిర్ణయం - మార్గదర్శకాలు..!!

**మన దునియా,హైదరాబాద్:జాన్ 25**

తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బడ్జెట్ లో రెండు లక్షల కొత్త పెన్షన్లు అందిస్తామ ని ప్రభుత్వం ప్రకటించింది. అయితే, భారీ సంఖ్యలో కొత్త పెన్షన్ల కోసం దరఖాస్తులు రావటంతో ప్రభుత్వం ఇప్పుడు వీటి ఖరారు పైన కసరత్తు చేస్తోంది.క్షేత్ర స్థాయి నుంచి దరఖాస్తులతో పాటు గా కొత్త వాటి కోసం లబ్దిదారులు వేచి చూస్తున్నారు. దీంతో.. కొత్త దరఖాస్తుల స్వీకరణ.. మంజూరు పైన తాజాగా మార్గదర్శకాలు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. పంపిణీ ముహూర్తం పైనా ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.కొత్త పెన్షన్ల కోసం వేచి చూస్తున్న వారికి తెలంగాణ ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. పెన్షన్ల కోసం అర్హులైనవారి నుంచి దరఖాస్తులు స్వీకరించనుంది. అనంతరం దరఖాస్తులను పరిశీలించి అర్హులైనవారికి పింఛన్లను పంపిణీ చేయనున్నారు. గ్రామాలు, పట్టణాల్లో సెర్ప్ అధికారులు సర్వే చేపడుతున్నారు. వచ్చే నెల నుంచి ఒంటరి మహిళలకు పెన్షన్లు అందిస్తామని ఇప్పటికే మంత్రి సీతక్క ప్రకటించారు. అయితే, తమకు అర్హత ఉన్నా పింఛన్లు ఇవ్వడం లేదని వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు ఫిర్యాదు చేస్తున్నారు. అయితే అనర్హులను గుర్తించేందుకు ప్రభుత్వం సర్వే చేపడుతోంది. ఈ సర్వే తుది దశకు చేరుకుంది. ఈ నెలాఖారుతో సర్వే ముగియనుండగా.. వచ్చే నెల నుంచి కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను స్వీకరించనున్నారు.

వచ్చే నెల నుంచి పెన్షన్ల పంపిణీ

కాగా, నిజమైన లబ్దిదారులకు మాత్రమే పింఛన్లు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థను రంగంలోకి దింపింది. ఈ సంస్థ లైవ్ అథెంటికేషన్ సర్వే చేపడుతోంది. క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి అనర్హులను గుర్తిస్తోంది. రాష్ట్రంలో మొత్తం 42 లక్షల మంది పింఛన్లు పొందుతున్నారు. వీరిలో బ్యాంక్ అకౌంట్లలో నేరుగా పింఛన్లు పొందుతున్నవారు 19,04,239 మంది ఉన్నారు. వీరిలో 93,624 మందిని అనర్హులుగా గుర్తించింది. 40,751 మంది మరణించగా.. వీరి పేరిట ఇంకా నిధులు విత్ డ్రా అవుతున్నట్లు గుర్తించారు. 41,689 మంది ఆచూకీ లభించడం లేదు. 3,495 మంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లగా.. 11 వేల మంది ఆధార్లు చెల్లకపోగా.. వారి ఖాతాల్లో డబ్బులు పడుతున్నాయి. ప్రస్తుతం 15.97 లక్షల మంది సర్వే పూర్తి చేశారు. కాగా.. ఇక నుంచి పెన్షన్లను నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

## వెల్లుల్లి పరిమితి దాటి తింటే అనారోగ్య సమస్యలు తప్పవు

వెల్లుల్లిని ఆయుర్వేదం ప్రకారం సర్వ రోగ నివారిణిగా పిలుస్తారు. ముఖ్యంగా వెల్లుల్లి లేకుండా ఏ భారతీయ వంటకం ఉండదంటే అతిశయోక్తి కానేకాదు. వెల్లుల్లి కేవలం రుచి కోసమే కాకుండా..ఆరోగ్యపరంగా కూడా చాలా లాభదాయకం. ప్రతి భారతీయుని కిచెన్‌లో తప్పకుండా లభించే పదార్థం వెల్లుల్లి, సాధారణంగా వెల్లుల్లిని తాలింపు కోసం లేదా వంటల రుచి కోసం ఉపయోగిస్తుంటారు. అయితే అంతకుమించిన ఆరోగ్య ప్రయోజనాలు వెల్లుల్లిలో దాగున్నాయి. అందుకే తల్లి చేసే మేలు వెల్లుల్లి కూడా చేయదంటారు. కానీ వెల్లుల్లిని మోతాదుకు మించి తినకూడదంటారు. పరిమితి దాటితే వెల్లుల్లితో అనర్థాలే ఎక్కువ. ఆ వివరాలు మీ కోసం..వెల్లుల్లిని ఆయుర్వేద శాస్త్రంలో ఆరోగ్య ఖజానాగా పిలుస్తారు. ఎందుకంటే వెల్లుల్లిలోని పోషక పదార్థాలు చాలా ఎక్కువ. ఇందులో విటమిన్ బి1, కాల్షియం, కాపర్, పొటాషియం, ఫాస్ఫరస్, ఐరన్ వంటి న్యూట్రియంట్లు ఉన్నాయి. అయితే మోతాదు దాటకూడదు. వెల్లుల్లి మోతాదు దాటి తినడం వల్ల ఛాతీలో మంట సమస్య ఏర్పడుతుంది. దీనికి కారణం వెల్లుల్లిలో ఎసిడిక్ కాంపౌండ్ ఎక్కువగా ఉండటం. ఈ మంట చాలా సందర్భాల్లో భరించలేకుండా ఉంటుంది.వెల్లుల్లితో రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. అందుకే లో బీపీ రోగులు వెల్లుల్లి తీసుకోకూడదు. వెల్లుల్లి అతిగా తీసుకుంటే హైపర్ టెన్షన్ సమస్య ఏర్పడవచ్చు. శరీరంలో విపరీతమైన అలసట ఉంటుంది. వెల్లుల్లి స్వభావం వేడి చేసేది కావడంతో వేసవిలో వెల్లుల్లికి దూరంగా ఉండాలి. చలి సంబంధిత సమస్యలున్నప్పుడు వెల్లుల్లి తినడం చాలామందికి అలవాటు. ఆరోగ్యానికి ఎంతమంచిదైనా సరే రోజుకు 1-2 రెమ్మలకు మించి తినకూడదు. అదే పనిగా వెల్లుల్లి తింటే నోటి దుర్వాసన కూడా వస్తుంది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం


## నాన్‌వెజ్ వల్ల ఇన్ని సమస్యలు వస్తాయా?



ప్రతి రోజూ నాన్ వెజ్ తింటే అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. ప్రతి రోజూ నాన్ వెజ్ ఐటెమ్స్ తినే వారిలో ఖచ్చితంగా కొన్ని వ్యాధులు వస్తాయట. ఆహార అలవాట్లు.. శరీర ఆరోగ్యం మీదనే కాకుండా.. మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపిస్తుంటాయి. రోజూ ఫాస్ట్ ఫుడ్స్, లేదా మాంసం తినే వారిలో సాధారణంగా డయాబెటీస్, బీపీ, క్యాన్సర్, ఊబకాయం, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు వస్తాయి. అంతేకాదు మతి మరుపు కూడా వచ్చే అవకాశం ఉందట. ప్రతిరోజూ మాంసం తినే వారిలో వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది. ఎలా అనుకుంటున్నారా? ఆస్ట్రేలియాలోని బాండ్ యూనివర్శిటీలో 438 మంది వ్యక్తులపై పరిశోధన చేశారు ఆరోగ్య నిపుణులు. ఆహారపు అలవాట్లు జ్ఞాపకశక్తిపై ఎలా పని చేస్తున్నాయో తెలుసుకున్నారు. ఈ అధ్యయనం 438 మంది కొనసాగితే అందులో 108 మందికి అల్జీమర్స్ వ్యాధి వచ్చినట్టు తేలిందట. దీని ప్రకారం ఎక్కువగా నాన్ వెజ్ తింటే వయసు పెరిగే కొద్దీ మతిమరుపు వస్తుంది అంటున్నారు నిపుణులు. అంటే ఇంట్లో మనుషులను కూడా గుర్తించలేని పరిస్థితి కూడా వస్తుందట. ప్రతిరోజూ మాంసం తినేవారిలో అధిక బరువు, హై కొలెస్ట్రాల్, డయాబెటీస్, బీపీ, ఫ్యాటీ లివర్, గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం మరింత ఎక్కువ ఉంటుందట. ఈ సమస్యలు మాత్రమే కాదు ప్రతి రోజూ నాన్ వెజ్ తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు కూడా వస్తాయట. రోజూ పండ్లు, కూరలు, గింజలు తినే వారిలో నరాలకు సంబంధించిన సమస్యలు అసలు కనిపించడం లేదని పరిశోధనలో తేలిందట. మాంసాహారాలు ఎక్కువగా తీసుకుంటే నరాల సమస్యలు వస్తాయి సో స్కిప్ చేయండి. ఎక్కువగా తినకుండా లిమిట్ గా తినడం వల్ల ఈ సమస్యల నుంచి బయటపడవచ్చు. అతి సర్వత్రా వర్జయేత్. సో మితంగా తిని ఆరోగ్యంగా ఉండండని సలహా ఇస్తున్నారు నిపుణనలు.

## పెరుగు వల్ల ఇన్ని ప్రయోజనాలు ఉంటాయా?

పేగులకు మంచిది: పెరుగు లోని ప్రోబయోటిక్స్ పేగులు బాగా పనిచేయడానికి సహాయపడుతుంటాయి. కడుపు ఉబ్బరాన్ని తగ్గించే శక్తి కూడా ఈ పెరుగుకు ఉంటుంది. మానసిక ఒత్తిడి: పెరుగులోని యాంటీఆక్సిడెంట్లు, మంచి కొవ్వులు, ప్రోబయోటిక్‌లు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయి. ఒత్తిడిని కలిగించే కార్టిసాల్ హార్మోన్ ఉత్పత్తిని పెరుగు తగ్గిస్తుంది. ఈ హార్మోన్ నియంత్రణలో ఉంటే బరువు తగ్గుతుంటారు. జ్ఞాపకశక్తి మెరుగుదల: జ్ఞాపకశక్తిని పెంచుకోవాలనుకుంటే ప్రతిరోజూ పెరుగు తినాలి అంటున్నారు నిపుణులు. పెరుగులోని కాల్షియం, విటమిన్ డి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడానికి సహాయం చేస్తుంది. చర్మ సంరక్షణ: పెరుగు తినేవారి చర్మం పొడిబారకుండా ఉంటుంది. తేమ వల్ల యవ్వనంగా కనిపిస్తారు కూడా. దురద ఉంటే కూడా పెరుగు తినడం వల్ల ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు అంటున్నారు నిపుణులు. పెరుగులోని జింక్, విటమిన్ సి, కాల్షియం చర్మానికి ఎంతో మేలు చేస్తుంటాయి. ఎముకలు, దంతాల బలం : ఎముకలు, దంతాలను బలోపేతం చేస్తుంది ఈ పెరుగు. వీటికి అవసరమైన ఫాస్పరస్, కాల్షియం లు కూడా ఇందులో ఉంటాయి. దీన్ని ప్రతిరోజూ తినడం వల్ల దంతాలు చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఎముకలను కూడా బలోపేతం చేయడం వల్ల కీళ్లనొప్పులు రాకుండా నిరోధించుకోవచ్చు. బిపి %ఉ% షుగర్ నియంత్రణ: పెరుగులోని పోషకాలు సులభంగా జీర్ణం అవడానికి కూడా ఈ పెరుగు ఉపయోగపడుతుంది. దీనిలోని ప్రోటీన్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. పెరుగులో ఉండే మెగ్నీషియం అధిక రక్తపోటును తగ్గిస్తుంది. గుండె ఆరోగ్యం: ప్రతిరోజూ పెరుగు తీసుకునే వారికి కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉంటాయి అంటున్నారు నిపుణులు. రక్తపోటు నియంత్రణలో ఉంటుంది. దీని వల్ల గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. మెదడుకు మంచిది: పెరుగులో ఉండే ప్రోటీన్ మెదడు కణాల పెరుగుదల , నిర్వహణకు సహాయపడుతుంది అంటున్నారు నిపుణులు. పెరుగు, పంచదార రెండింటినీ కలిపి తింటే మెదడుకు మంచిదట. ఎందుకంటే పెరుగుతో పాటు పంచదార తిన్నప్పుడు లభించే గ్లూకోజ్ మెదడు శక్తిని పెంచడానికి మరింత సహాయపడుతుంది. శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది పెరుగు. ఇందులోని టైరోసిన్ వంటి అమైనో ఆమ్లాలు మెదడులో డోపమైన్, సెరోటోనిన్, నోర్‌పైన్‌ఫ్రైన్ వంటి హార్మోన్‌లను నియంత్రిస్తాయి.



# షాద్ నగర్ లో మిస్సింగ్ కేసు మిస్టరీ వీడింది..





**మిస్సింగ్ కేసు నుంచి మర్డర్ మిస్టరీగా మారిన హసన్ ఘటన**

**పొదల్లో యువకుడి మృతదేహం లభ్యం**

**వడ్ల వ్యాపార లావాదేవీల వివాదమే హత్యకు దారితీసింది..?**

**ఇద్దరు స్నేహితులపై అనుమానాలు**

**హసన్ హత్య కేసులో ఇద్దరు స్నేహితుల కోసం ప్రత్యేక బృందాల గాలింపు**

**చివరిసారిగా షేర్ చేసిన లొకేషన్‌లోనే మృతదేహం గుర్తింపు**

**మన దునియా,షాద్ నగర్:జూన్ 25**

నాగర్‌కర్నూల్ జిల్లా మంగనూరు గ్రామానికి చెందిన ఎం.డి. హసన్ (36) అదృశ్యమైన కేసు విషాదాంతమైంది. మూడు రోజులుగా కనిపించకుండా పోయిన హసన్ మృతదేహం గురువారం కాశిరెడ్డిగూడ శివారులోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్‌లో పొదల మధ్య లభ్యమైంది.హసన్ కనిపించకుండా పోయినట్లు అతని సోదరుడు ఎం.డి. హాజీ ఈ నెల 23న షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు ప్రకారం, జూన్ 22న హసన్ తన స్నేహితులు పనుగంటి అరవింద్, వీరకారి శివాజీలతో కలిసి హైదరాబాద్‌కు వెళ్లాడు. అదే రోజు సాయంత్రం తన భార్యతో చివరిసారిగా ఫోన్‌లో మాట్లాడి షాద్‌నగర్ టోల్‌గేట్ దాటినట్లు తెలిపాడు. అనంతరం బుర్గుల ప్రాంతంలోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్ సమీప లొకేషన్‌ను మొబైల్ ద్వారా షేర్ చేసిన తర్వాత అతని రెండు ఫోన్లు స్విచ్ ఆఫ్ అయ్యాయి.పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా, హసన్ ప్రయాణించిన ఎక్స్‌ఎల్6 కారు (టీఎస్31కే4790) జూన్ 22న సాయంత్రం 7:40 గంటలకు బుర్గుల ప్రాంతంలోని లొకేషన్ వైపు వెళ్లినట్లు, అనంతరం రాత్రి 9:40 గంటలకు అక్కడి నుంచి ప్రధాన రహదారిపైకి వచ్చి జడ్చర్ల వైపు వెళ్లినట్లు గుర్తించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయం హసన్ బంధువులు, స్థానికులు అతను పంపిన చివరి లొకేషన్ పరిసరాల్లో గాలింపు చేపట్టగా కాశిరెడ్డిగూడ శివారులోని ట్రూ ల్యాండ్ మార్క్ వెంచర్‌లో పొదల మధ్య మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న వెంటనే షాద్‌నగర్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ సహాయంతో ఆధారాలు సేకరించారు.మృతుడి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, వడ్ల వ్యాపార లావాదేవీలకు సంబంధించిన ఆర్థిక వివాదాల నేపథ్యంలో హసన్ స్నేహితులైన అరవింద్, శివాజీలు అతనితో గొడవపడి గుర్తుతెలియని ఆయుధంతో తలకు గాయపరిచి హత్య చేసి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేశారు. ప్రస్తుతం పోలీసులు మిస్సింగ్ కేసును అనుమానాస్పద హత్య కోణంలో విచారిస్తూ సంబంధిత చట్టపరమైన సెక్షన్లు జోడించి దర్యాప్తును వేగవంతం చేశారు. ఈ కేసులో అనుమానితులుగా భావిస్తున్న అరవింద్, శివాజీలు పరారీలో ఉన్నట్లు సమాచారం. వారిని గుర్తించి పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి..

# బడి పిల్లలకు ఎగిరిగంతేసే న్యూస్.. రేపట్నుంచి వరుసగా 3 రోజులు స్కూళ్లకు సెలవ్!

**మన దునియా,హైదరాబాద్,జూన్ 25:**

సుదీర్ఘ వేసవి సెలవుల అనంతరం తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడిప్పుడే స్కూళ్లు తెరచుకుంటున్నాయి. అకడమిక్ సెషన్ కొద్దికొద్దిగా పుంజుకుంటుంది.విద్యార్థుల తల్లిదండ్రులు కొత్త పుస్తకాలు, యూనీఫాం, బ్యాగుల కొనుగోళ్లలో మునిగిపోయారు. ఈ క్రమంలో బడి పిల్లలకు ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. రేపు రెండు తెలుగు రాష్ట్రాల్లో అన్ని స్కూళ్లు, కాలేజీలకు సెలవు రానుంది. ఈ మేరకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటనలు జారీ చేశాయి. మొహర్రం పండుగ సందర్భంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని పాఠశాలలు, పలు ప్రభుత్వ కార్యాలయాలు శుక్రవారం (జూన్ 26) మూసివేయనున్నారు. మొహర్రం సెలవు తేదీపై నెలకొన్న సస్పెన్స్‌కు ఎట్టకేలకు తెరపడటంతో ఈ మేరకు సెలవు దినంపై క్లారిటీ వచ్చింది.ఇస్లామిక్ క్యాలెండర్ ప్రకారం 1448 హిజ్రీ కొత్త సంవత్సరం ప్రారంభమైంది. చంద్రుని దర్శనాన్ని అనుసరించి గల్ఫ్ దేశాలకు, భారత్‌కి మధ్య ఈసారి ఒక రోజు తేడా వచ్చింది. గల్ఫ్ దేశాలలో జూన్ 16న మొహర్రం ప్రారంభమవగా.. భారత్‌లో మాత్రం జూన్ 17న నెలవంక కనిపించింది. దీంతో అత్యంత పవిత్రమైన 'ఆషూరా' దినాన్ని భారత్‌లో ఎప్పుడు నిర్వహిస్తారనే సందిగ్ధతపై తాజాగా కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. స్థానిక చంద్ర దర్శనం ఆధారంగా ఈ ఏడాది సౌదీ అరేబియా, యూఏఈ వంటి గల్ఫ్ దేశాలలో జూన్ 25 (గురువారం) ఆషూరా పండగను జరుపుకుంటున్నారు. భారత్‌లో చంద్రుడు ఒక రోజు ఆలస్యంగా కనిపించిన కారణంగా జూన్ 26న అంటే శు క్రవారం నాడు ఈ పండుగను జరుపుకుంటున్నారు. ఈ తేడా కారణంగానే సెలవు తేదీలలో మార్పు వచ్చింది.ఇక జూన్ 26 (శుక్రవారం)న మొహర్రం సందర్భంగా పబ్లిక్ హాలిడేగా సర్కార్ గెజిటెడ్ ప్రకటించింది. దీంతో




రేపు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, పోస్టాఫీసులు వంటి ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ మూతపడనున్నాయి. శుక్రవారం సెలవు కావడంతో ఆ తర్వాత వచ్చే శని, ఆదివారాలతో కలిపి మొత్తంగా 3 రోజుల పాటు ఉద్యోగులు, విద్యార్థులకు వరుసగా సెలవులు రానున్నాయి. వేసవి సెలవుల అనంతరం రెండు తెలుగు రాష్ట్రాల్లోని పాఠశాలలు తరగతులను పునఃప్రారంభించిన కొద్ది రోజులకే ఈ సెలవు వచ్చింది. 10వ మొహర్రం ఆషూరాను జరుపుకోనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మొహర్రం సెలవుల షెడ్యూల్‌ను అధికారికంగా సవరించి సాధారణ సెలవును జూన్ 25 నుంచి జూన్ 26కు మార్చింది. అలాగే 9వ మొహర్రం సందర్భంగా జూన్ 25వ తేదీని ఐచ్ఛిక సెలవుగా కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

**మొహర్రం పండుగ ఎందుకు జరుపుకుంటారు?**

మొహర్రం ఇస్లామిక్ క్యాలెండర్‌లోని అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటి. సున్నీ ముస్లింలు ఈ రోజున ప్రవక్త మూసాను ఈజిప్ట్ రాజు ఫారో నుండి దేవుడు రక్షించినందుకు గుర్తుగా 'ఆషూరా' నాడు ఉపవాశం ఉంటారు. అయితే షియా ముస్లింలు మాత్రం దీనిని శోకదినంగా పాటిస్తారు. దేశంలోని అనేక ప్రాంతాలలో దీనిని జరుపుకుంటారు. ఈ పండుగ తేదీని చంద్ర క్యాలెండర్ ఆధారంగా నిర్ణయిస్తారు. దీనివల్ల చంద్రుని దర్శనాన్ని బట్టి అధికారిక షెడ్యూల్‌లో మార్పులు జరగవచ్చు. జూన్ 26న భౌతిక శాఖలు, కార్యాలయాలు మూసి ఉన్నప్పటికీ నిత్యావసర సేవలు, పలు ప్రైవేట్ సంస్థలు తమ అంతర్గత సెలవు విధానాల ఆధారంగా పనిచేస్తాయి. ఈ సెలవుకు సంబంధించిన ఏవైనా స్థానిక షెడ్యూల్ మార్పులు, ప్రత్యేక సూచనల కోసం విద్యార్థులు, తల్లిదండ్రులు తమ పాఠశాలలను సంప్రదించవచ్చు..

మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# రోహిత్‌పై నమ్మకం.. జైస్వాల్‌కు అన్యాయం: స్టార్ కల్చర్‌పై మంజ్రేకర్ ఫైర్




**ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌కు రోహిత్ శర్మ ఎంపిక**

**అద్భుత ఫామ్‌లో ఉన్నా యశస్వి జైస్వాల్‌ను పక్కనపెట్టడంపై విమర్శలు**

**ఇది జైస్వాల్ పట్ల కఠినమైన నిర్ణయమన్న మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్**

**భారత క్రికెట్‌లో స్టార్ ఆటగాళ్ల సంస్కృతిని ప్రశ్నించిన మంజ్రేకర్**

**ఎంపికలు దేశం కోసం ఉండాలి, వ్యక్తుల కోసం కాదని వ్యాఖ్య**

ఇంగ్లండ్‌తో వచ్చే నెలలో ప్రారంభం కానున్న వన్డే సిరీస్ కోసం భారత జట్టును ప్రకటించిన సెలక్టర్లు, సీనియర్ ఆటగాడు రోహిత్ శర్మపై మరోసారి తమ నమ్మకాన్ని కొనసాగించారు. అయితే, ఈ ఎంపికపై భారత మాజీ క్రికెటర్, ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాడు. ముఖ్యంగా అద్భుతమైన ఫామ్‌లో ఉన్న యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను పక్కనపెట్టడం అన్యాయమని అభిప్రాయపడ్డాడు.'టైమ్స్ ఆఫ్ ఇండియా'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మంజ్రేకర్ మాట్లాడుతూ.. "యశస్వి తాను ఆడిన చివరి మూడు వన్డేల్లో రెండు సెంచరీలు చేశాడు. దక్షిణాఫ్రికాపై 116 పరుగులతో నాటౌట్‌గా నిలిస్తే, ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన మూడో వన్డేలో అజేయంగా 110 పరుగులు సాధించాడు. భారత జట్టులో ఓపెనర్‌గా వచ్చిన అవకాశాలను అతను రెండు చేతులా సద్వినియోగం చేసుకున్నాడు. అలాంటి ఆటగాడిని పక్కనపెట్టడం దురదృష్టకరం, ఇది కాస్త కఠినమైన నిర్ణయమే" అని స్పష్టం చేశాడు.రోహిత్ శర్మ ఎంపికను ఉద్దేశించి మంజ్రేకర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. "2027 ప్రపంచకప్ ప్రణాళికల్లో రోహిత్ ఒక భాగమని సెలక్టర్లు భావించి ఈ నిర్ణయం తీసుకుంటే మంచిదే. అలా కాకుండా కేవలం అతని స్టార్‌డమ్ కారణంగా, తప్పించలేక జట్టులోకి తీసుకుంటే మాత్రం అది ఆమోదయోగ్యం కాదు" అని అన్నాడు. భారత క్రికెట్‌లో పెద్ద పేర్లున్న ఆటగాళ్ల చుట్టూ ఉండే సంస్కృతిని తప్పుబట్టాడు. "మనకు పెద్ద ఆటగాళ్ల సంస్కృతి గురించి తెలుసు. ఇక్కడ కేవలం ఆటతీరు ఆధారంగా నిర్ణయాలు తీసుకోవడం చాలా అరుదు. రోహిత్ విషయంలోనూ అదే జరుగుతున్నట్లు కనిపిస్తోంది" అని విమర్శించాడు. "సెలక్షన్ అనేది విరాట్, రోహిత్ లేదా బుమ్రాకు ఏది మంచిది అని కాకుండా, భారత క్రికెట్‌కు ఏది ఉత్తమమో దాని ఆధారంగానే ఉండాలి. ఏళ్ల తరబడి భారత క్రికెట్ ఎదుర్కొంటున్న అసలు సమస్య ఇదే" అని మంజ్రేకర్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదే సమయంలో 15 ఏళ్ల యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీ ఇంగ్లండ్, ఐర్లాండ్ పర్యటనల్లో రాణించాలని ఆకాంక్షించాడు. గతంలో శ్రీలంక-ఏ ఆటగాడితో జరిగిన గొడవ నుంచి అతను పాఠం నేర్చుకున్నాడని, భవిష్యత్తులో మరింత పరిణతితో వ్యవహరిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశాడు.

# ఫుట్‌బాల్ ప్రపంచ కప్ ట్రోఫీ విలువ ఎంతో తెలుసా?

**రూ.6.73 కోట్లకు చేరిన ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీ బంగారం విలువ**

**2022తో పోలిస్తే రెండింతలకు పైగా పెరిగిన విలువ**

**ట్రోఫీలో 4.93 కిలోల స్వచ్ఛమైన బంగారం**

**మొత్తం బరువు 6.175 కిలోలు**

**1974లో ట్రోఫీ విలువ కేవలం 25 వేల డాలర్లు**

**బంగారం ధరల పెరుగుదలతో ట్రోఫీ విలువలో భారీ జంప్**

ఫుట్‌బాల్ ప్రపంచంలో వరల్డ్‌కప్ ట్రోఫీని ముద్దాడటం ప్రతి ఆటగాడి కల. ఆ ట్రోఫీ విలువను డబ్బుతో కొలవలేం. అయితే అందులోని బంగారం విలువ మాత్రం రోజురోజుకూ పెరుగుతోంది. తాజాగా బంగారం ధరల ర్యాలీతో ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీ విలువ గత టోర్నమెంట్‌తో పోలిస్తే రెండింతలకు పైగా పెరిగి రూ.6.7 కోట్లకు చేరింది.ఆర్థిక మార్కెట్ల డేటా సంస్థ ఞాజు+ అంచనాల ప్రకారం.. ప్రస్తుతం ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీలోని బంగారం విలువ సుమారు 7.13 లక్షల డాలర్లుగా (దాదాపు రూ.6.73 కోట్లు) ఉంది. 2022లో ఖతార్ వరల్డ్‌కప్‌ను అర్జెంటీనా గెలిచిన సమయంలో ఇదే ట్రోఫీలోని బంగారం విలువ సుమారు 2.77 లక్షల డాలర్లు మాత్రమే. ప్రస్తుత వరల్డ్‌కప్ ట్రోఫీని 1974లో ప్రవేశపెట్టారు. అప్పట్లో దాని బంగారం విలువ కేవలం 25 వేల డాలర్ల పరిధిలో ఉండేది. గత ఐదు దశాబ్దాల్లో బంగారం ధరలు ఎన్నో రెట్లు పెరగడంతో ట్రోఫీ విలువ కూడా భారీగా ఎగబాకింది. ఈ ట్రోఫీని 18 క్యారెట్ల బంగారంతో తయారు చేశారు. మొత్తం బరువు 6.175 కిలోలు కాగా.. అందులో 4.93 కిలోల స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. భౌగోళిక ఉద్రిక్తతలు, ప్రపంచ వాణిజ్య అనిశ్చితి, ఆర్థిక మందగమనం వంటి కారణాలతో పెట్టుబడిదారులు బంగారం వైపు మొగ్గుచూపడంతో ధరలు భారీగా పెరిగిన విషయం తెలిసిందే. ఇతర ప్రముఖ క్రీడా ట్రోఫీలతో పోలిస్తే ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీ చాలా ప్రత్యేకమైనది. ఎందుకంటే ప్రపంచంలోని ప్రధాన క్రీడా ట్రోఫీల్లో పూర్తిస్థాయిలో బంగారంతో తయారైన ఏకైక ట్రోఫీ ఇదే. యూఈఎఫ్ఏ ఛాంపియన్స్ లీగ్, యూరోపా లీగ్ ట్రోఫీలు వెండితో తయారవుతాయి. వాటి లోహ విలువ వరుసగా 16,950 డాలర్లు, 22,600 డాలర్లే. అమెరికాలో ఇండియానాపోలిస్ 500 విజేతకు ఇచ్చే బోర్గ్-వార్నర్ ట్రోఫీ 69 కిలోల వెండితో తయారవుతుంది. అయినప్పటికీ దాని లోహ విలువ సుమారు 1.56 లక్షల డాలర్లే. దీంతో బంగారం విలువ పరంగా ఫిఫా వరల్డ్‌కప్ ట్రోఫీకి పోటీగా మరే ట్రోఫీ కనిపించడం లేదు.



# భారత్-ఐర్లాండ్ టీ20 మ్యాచ్‌ల సమయాల్లో కీలక మార్పు



**సాయంత్రం 6 గంటలకే మ్యాచ్‌లు ప్రారంభం**

**అదే రోజు మహిళల ప్రపంచకప్‌లో భారత్ మ్యాచ్**

**జూన్ 26, 28న రెండు టీ20లు**

**బెల్‌ఫాస్ట్‌లో మ్యాచ్‌ల నిర్వహణ**

**శ్రేయస్ అయ్యర్‌కు కొత్త బాధ్యత**

భారత్, ఐర్లాండ్ మధ్య జరగనున్న రెండు టీ20 మ్యాచ్‌ల సమయాలను గంట ముందుకు జరిపారు. తొలుత సాయంత్రం 7 గంటలకు (భారత కాలమానం ప్రకారం) ప్రారంభం కావాల్సిన మ్యాచ్‌లు ఇప్పుడు సాయంత్రం 6 గంటలకే మొదలుకానున్నాయి.జూన్ 28న జరిగే రెండో టీ20 మ్యాచ్, మహిళల టీ20 ప్రపంచకప్‌లో భారత్-ఆస్ట్రేలియా మ్యాచ్‌తో సమయం కలిసిపోతుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. క్రికెట్ ఐర్లాండ్, భారత ప్రసార భాగస్వాముల మధ్య చర్చల తర్వాత మ్యాచ్ సమయాల్లో మార్పు చేశారు.బెల్‌ఫాస్ట్‌లోని సివిల్ సర్వీస్ క్రికెట్ క్లబ్ వేదికగా జూన్ 26, 28 తేదీల్లో ఈ రెండు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ సిరీస్‌తో శ్రేయస్ అయ్యర్ భారత టీ20 జట్టుకు కొత్త కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుండగా, ఐర్లాండ్ జట్టుకు లోర్కన్ టక్కర్ నాయకత్వం వహించనున్నాడు.

# హురున్ రిచ్ లిస్టులో ఐపీఎల్ ఫ్రాంచైజీలు

**హురున్ ఇండియా 500 జాబితాలో తొలిసారి ఐదు ఐపీఎల్ జట్లు**

**రూ. 20,850 కోట్ల విలువతో అగ్రస్థానంలో కోల్‌కతా నైట్ రైడర్స్**

**జాబితాలో చెన్నై, బెంగళూరు, రాజస్థాన్, పంజాబ్ జట్లకు కూడా చోటు**

**ఈ ఐదు ఫ్రాంచైజీల మొత్తం విలువ రూ. 71,000 కోట్లకు పైమాటే**

భారత క్రీడా రంగంలో, ముఖ్యంగా ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. దేశంలోని అత్యంత విలువైన ప్రభుత్వేతర కంపెనీలతో రూపొందించిన 'బుర్గుండీ ప్రైవేట్ హురున్ ఇండియా 500' జాబితాలో తొలిసారిగా ఐదు ఐపీఎల్ ఫ్రాంచైజీలు చోటు దక్కించుకున్నాయి. క్రికెట్ కేవలం క్రీడగానే కాకుండా, ఒక బలమైన కార్పొరేట్ శక్తిగా రూపాంతరం చెందుతోందని ఈ పరిణామం స్పష్టం చేస్తోంది.ఈ జాబితా ప్రకారం, రూ. 20,850 కోట్ల విలువతో కోల్‌కతా నైట్ రైడర్స్ (ఖఖ=) 270వ స్థానంలో నిలిచింది. ఆ తర్వాత రూ. 19,550 కోట్ల విలువతో చెన్నై సూపర్ కింగ్స్ (జూఖ) 285వ స్థానాన్ని, రూ. 16,700 కోట్ల విలువతో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) 330వ స్థానాన్ని సాధించాయి. అలాగే రాజస్థాన్ రాయల్స్ (==) రూ. 15,700 కోట్లతో 343వ స్థానంలో, పంజాబ్ కింగ్స్ (ృదీఖూ) రూ. 14,050 కోట్లతో 390వ స్థానంలో నిలిచాయి. ఈ ఐదు ఫ్రాంచైజీల ఉమ్మడి విలువ రూ. 71,000 కోట్లకు పైగా ఉండటం విశేషం.హురున్ ఇండియా ప్రతియేటా ఈ నివేదికను విడుదల చేస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక జాబితాలో స్థానం పొందాలంటే సంబంధిత కంపెనీ కనీస విలువ రూ. 10,230 కోట్లుగా ఉండాలి. సాధారణంగా రిలయన్స్, హెచ్‌డీఎఫ్‌సీ, టీసీఎస్ వంటి దిగ్గజ కార్పొరేట్ సంస్థలు ఆధిపత్యం వహించే ఈ జాబితాలో క్రీడా ఫ్రాంచైజీలు చేరడాన్ని విశ్లేషకులు ఒక ముఖ్యమైన మైలురాయిగా పరిగణిస్తున్నారు. బుధవారం (జూన్ 24) విడుదలైన ఈ నివేదిక ప్రకారం, దేశంలోని అగ్రశ్రేణి 500 కంపెనీల మొత్తం విలువ 3.4 ట్రిలియన్ డాలర్లను దాటింది. స్పాన్సర్‌షిప్‌లు, ప్రసార హక్కులు, డిజిటల్ కంటెంట్ మరియు అభిమానుల అశేష ఆదరణ వంటి అంశాలు ఐపీఎల్ జట్ల మార్కెట్ విలువ గణనీయంగా పెరగడానికి ప్రధాన కారణాలుగా నిలిచాయి.



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## సినిమాలకు మళ్లీ బ్రేక్... ప్రెగ్నెన్సీపై క్లారిటీ ఇచ్చిన సమంత



**తల్లి కాబోతున్నట్లు తెలిపిన నటి సమంత**

**సినిమాలకు తాత్కాలికంగా విరామం తీసుకుంటున్నట్లు వెల్లడి**

**'మా ఇంటి బంగారం' సక్సెస్ మీట్‌లో ప్రెగ్నెన్సీ వార్తల ధృవీకరణ**

**డిసెంబరులో తొలి బిడ్డకు జన్మనివ్వనున్నట్లు సమాచారం**

**గతేడాది డిసెంబర్‌లో ఫిల్మ్‌మేకర్ రాజ్ నిడిమోరుతో సమంత వివాహం**

స్టార్ హీరోయిన్ సమంత తాను తల్లి కాబోతున్నట్లు స్పష్టత ఇచ్చారు. ఈ నేపథ్యంలో సినిమాలకు తాత్కాలికంగా విరామం తీసుకుంటున్నట్లు వెల్లడించారు. తన తాజా చిత్రం 'మా ఇంటి బంగారం' సక్సెస్ మీట్‌లో బుధవారం ఆమె ఈ శుభవార్తను అభిమానులతో పంచుకున్నారు. కొద్ది వారాలుగా ఆమె గర్భవతి అంటూ వస్తున్న ఊహాగానాలకు ఈ ప్రకటనతో తెరపడింది.'మా ఇంటి బంగారం' చిత్ర విజయోత్సవ వేడుకలో సమంత మాట్లాడుతూ, ఈ పరిణామం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాను కొంతకాలం సినిమాలకు దూరంగా ఉండనున్నట్లు తెలిపారు. ఈ సినిమాకు దర్శకత్వం వహించిన బి.వి. నందినీ రెడ్డి కూడా ఈ వార్తను ధృవీకరించారు. సినిమా ఘన విజయం సాధించిన తరుణంలో ఈ శుభవార్త రావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. సమంత నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రం, విడుదలైన 5 రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా ?50 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం.కొన్ని రోజులుగా 'మా ఇంటి బంగారం' సక్సెస్ వేడుకల వీడియోలలో సమంత బేబీ బంప్‌తో కనిపించడంతో ఆమె గర్భవతి అనే ప్రచారం మొదలైంది. ఆమె ప్రస్తుతం తొలిదశ గర్భంతో ఉన్నారని, డిసెంబర్ 2026లో బిడ్డకు జన్మనివ్వనున్నారని సన్నిహిత వర్గాలు తెలిపాయి. 39 ఏళ్ల సమంత, ఫిల్మ్‌మేకర్ రాజ్ నిడిమోరును 2025 డిసెంబరులో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఆరోగ్య సమస్యల తర్వాత కొంత విరామం తీసుకున్న ఆమె, 'మా ఇంటి బంగారం'తో విజయవంతంగా పునరాగమనం చేశారు. ఈ సమయంలోనే ఆమె వ్యక్తిగత జీవితంలోనూ ఈ శుభవార్త చోటుచేసుకోవడంతో అభిమానులు, చిత్ర పరిశ్రమ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.

## చేతులు వేయడం, చనువు తీసుకోవడం ఇండస్ట్రీలో ప్రతి స్టేజ్‌లోనూ ఉంది: సింగర్ సునీత

ప్రముఖ టాలీవుడ్ సింగర్ సునీత సినిమా పరిశ్రమలోని చీకటి కోణాలపై, ముఖ్యంగా మహిళల సేఫ్టీపై అత్యంత భయంకరమైన నిజాలను బయటపెట్టారు. ఇటీవల హేమ కమిటీ రిపోర్ట్, ఆ తర్వాత ఇండస్ట్రీలో మహిళల రక్షణపై డిబేట్స్ నడుస్తున్న తరుణంలో... సునీత తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో చేసిన బోల్డ్ కామెంట్స్ ఇప్పుడు ఫిల్మ్ సర్కిల్స్‌ను షేక్ చేస్తున్నాయి. సినిమా ఇండస్ట్రీ కొత్తగా వచ్చే అమ్మాయిలకు ఎంతవరకు సేఫ్? అనే ప్రశ్నపై ఆమె స్పష్టంగా మాట్లాడారు. ఇండస్ట్రీలో కొనసాగడం అంత ఈజీ కాదని సునీత అన్నారు. "ఒక అమ్మాయి ఇండస్ట్రీకి రావాలంటే ఆమెకు కచ్చితంగా నాలుగు శక్తులు ఉండాలి. అవి.. ఎమోషనల్ (మానసిక స్థైర్యం), ఫిజికల్, మెంటల్, ఫైనాన్షియల్ స్ట్రెంత్స్. ఈ నాలుగూ లేకపోతే ఇండస్ట్రీ ఇక్కడ ప్రతి క్షణం నరకం చూపిస్తుంది. కఠినమైన పరీక్ష పెడుతుంది. ఇండస్ట్రీ అసలు సేఫ్ కాదు" అని స్పష్టం చేశారు. ఇండస్ట్రీలో అథారిటీ, పవర్ చేతుల్లో పెట్టుకున్న కొందరు వ్యక్తులు... అవతలి వారి బలహీనతలను ఎలా క్యాష్ చేసుకుంటారో సునీత దాపరికం లేకుండా వెల్లడించారు. "ఇక్కడ పవర్ ఉన్నవాళ్లు అవతలి వారిని వేధించాలని లేదా వాడుకోవాలని చూస్తారు. కేవలం కొత్తగా ఛాన్సుల కోసం వచ్చే వాళ్లనే కాదు... ఇండస్ట్రీలో ఆల్రెడీ మంచి పేరు, క్రేజ్ తెచ్చుకున్న వాళ్లను కూడా వదలరు. చేతులు వేయడం, అనవసరమైన చనువు తీసుకోవడం వంటివి ప్రతి స్టేజ్‌లో ఉంటాయి" అని తెలిపారు. "ఒక మగాడు ఏ ఉద్దేశంతో మాట్లాడుతున్నాడో... ఆ మాటల్లోనే లేదా అతడు తాకిన ఒకే ఒక్క టచ్‌లోనే ఆడపిల్లలకి వెంటనే తెలిసిపోతుంది. చాలా మంది వేరే దారి లేక, సినిమా అవకాశాల కోసం అవన్నీ భరిస్తూ లోపల ఏడుస్తారు. కానీ, నాలాంటి వాళ్లు మాత్రం ఆ పనులు చేయకుండా, అలాంటి వాతావరణం నచ్చక ఇండస్ట్రీ నుండి బయటకు వచ్చేస్తారు" అని సునీత చెప్పారు.





# ఈ సినిమా హాలీవుడ్ హద్దులను చెరిపేసింది: ప్రియాంక చోప్రా

వరల్డ్ స్టార్ ప్రియాంక చోప్రా, చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టాలనుకునే కొత్త టాలెంట్‌కు ఇప్పుడు అద్భుతమైన అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఒక మంచి ఆలోచన ఉంటే చాలు, తక్కువ బడ్జెట్‌తోనూ ప్రపంచవ్యాప్తంగా విజయం సాధించవచ్చని, ఇటీవల విడుదలై సంచలనం సృష్టించిన హారర్ సినిమా 'అబ్సెషన్' దీనికి చక్కటి ఉదాహరణ అని ఆమె పేర్కొన్నారు. బుధవారం కేన్స్ లయన్స్ సదస్సులో పాల్గొన్న ప్రియాంక, మారుతున్న సినిమా ప్రపంచంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'అబ్సెషన్' వంటి సినిమాలతో హాలీవుడ్ హద్దులు చెరిగిపోతున్నాయని అభిప్రాయపడ్డారు."మీ దగ్గర ఒక ఐడియా ఉంటే, దాన్ని షూట్ చేసి యూట్యూబ్‌లో పెట్టండి. అది 'అబ్సెషన్' లాంటి పెద్ద హిట్ సినిమా కూడా కావచ్చు. వినోద రంగంలో ఉండటానికి ఇది సరైన సమయం, ఎందుకంటే ఇప్పుడు మీ ఆలోచనలే మీ ఆస్తి" అని ప్రియాంక తెలిపారు. ఒకప్పుడు పరిస్థితి ఇలా ఉండేది కాదని ఆమె గుర్తుచేసుకున్నారు.గత పదేళ్లుగా హాలీవుడ్‌లో కెరీర్ నిర్మించుకుంటున్న ప్రియాంక, తాను పరిశ్రమలోకి అడుగుపెట్టినప్పుడు ఎదుర్కొన్న సవాళ్లను పంచుకున్నారు. "మా తల్లిదండ్రులు డాక్టర్లు. మాకు ఇండస్ట్రీలో ఎవరూ తెలియదు, ఎలా ముందుకు వెళ్లాలో కూడా అవగాహన లేదు. అప్పట్లో సినిమా అనేది కొందరికే పరిమితమైన రంగం" అని అన్నారు.తన కెరీర్ తొలినాళ్లలో భారతీయ సినిమాలు ఎప్పటికీ హాలీవుడ్ అంతటి ప్రపంచ స్థాయికి చేరలేవని చాలామంది అనేవారని ఆమె గుర్తుచేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే కొత్త ఫిల్మ్ మేకర్స్‌ను, మంచి ఐడియాలు ఉండి అవకాశాలు రాని వారిని ప్రోత్సహించేందుకు తాను నిర్మాణ సంస్థను ప్రారంభించినట్టు వెల్లడించారు. హిందీలో ఎందరో గొప్ప దర్శకులు, నటులతో పనిచేశానని, కానీ హాలీవుడ్‌లో ఆ స్థాయిలో ఇంకా విభిన్నమైన పాత్రలు చేయలేదని, ఆ దిశగా ప్రయత్నిస్తున్నానని ప్రియాంక తెలిపారు. స్ట్రీమింగ్ సర్వీసులు, కరోనా మహమ్మారి కారణంగా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు అన్ని భాషల కంటెంట్‌ను చూడటం మొదలుపెట్టారని ఆమె అభిప్రాయపడ్డారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cel1 No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com